# ఐటి విధానం పై అవగాహన కలిగి ఉండాలి

## జిల్లా కలెక్టర్ ఆర్. వి. కర్ణన్



**నల్గొండ, అక్టోబర్ 2 ( మనం ప్రతినిధి) :** సాధారణ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఐటి విధానం పై అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ ఆర్. వి. కర్ణన్ అన్నారు. సోమవారం నాడు కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆర్వోలు, ఏఆర్వోలు, కంప్యూటర్ ఆపరేటర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డాటా ఎంట్రీ విధానంలో ఎక్కడా తప్పులకు ఆస్కారం ఇవ్వరాదన్నారు. ఒకటికి రెండుసార్లు ఆర్.ఓ.లు ప్రతిదీ చెక్ చేసుకోవాలనీ తెలిపారు. ఐటీ విధానం పై ఆర్వోలు, ఏఆర్వోలు పూర్తిగా అవగాహన కలిగి అన్ని విషయాలను తెలుసుకొని కంప్యూటర్ ఆపరేటర్ల చేత పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఎన్నికల సంఘం సి విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదులు వస్తాయి. వచ్చిన వాటిపై ఎన్నికల అధికారులు చర్యలు తీసుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు జే. శ్రీనివాస్, హేమంత్ కేశవ్ పాటిల్, పాల్గొన్నారు.




మనం

నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం | 03 | అక్టోబర్ | 2023 | పేజీలు : 8


# సీఎం కేసీఆర్ సారథ్యంలోనే నల్గొండ అభివృద్ధి

–ఉమ్మడి జిల్లాలో 12 సీట్లు టీఆర్ఎస్ గెలుచుకుంటుంది
– కాంగ్రెస్లో సీఎం అభ్యర్థి ఎవరో చెప్పాలి
–కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కరెంట్ కష్టాలు వస్తాయి
–పనిచేసే టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలి
– పేదింటి ఆడపిల్లలకు మేనమామ కేసీఆర్,
–కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ ద్వారా 1300 పెళ్లిళ్లు
– 70 లక్షల మంది రైతులకు రైతు బంధు ఇచ్చాము
– భూపాల్ రెడ్డి ని 60 వేల మెజార్టీతో గెలిపించాలి
– నల్గొండ ప్రగతి నివేదన సభలో పురపాలక శాఖ మంత్రి కేటీఆర్



**నల్గొండ, అక్టోబర్ 2 (మనం ప్రతినిధి ) :**
65 సంవత్సరం లలో జరగని అభివృద్ధి రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్ర శేఖర్ రావు సారథ్యం లో నల్గొండ పట్టణం లో శర వేగంగా అభివృద్ధి జరిగిందని రాష్ట్ర పురపాలక,పట్టణ అభివృద్ధి, ఐ.టి.శాఖ మంత్రి కె.టి.రామారావు అన్నారు. నల్గొండ పట్టణం లో సుమారు 1350 కోట్ల రూ.ల తో రాష్ట్ర మంత్రి కె.టి.అర్ వివిధ అభివృద్ధి పనులు,శంకుస్థాపన ,ప్రారంభం చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన సభ లో మాట్లాడుతూ గౌరవ ముఖ్య మంత్రి కె.చంద్ర శేఖర్ రావు దత్తత తీసుకొని స్థానిక శాసన సభ్యులు సారథ్యం లో అత్యంత సుందరీకరణ గా పట్టణం ను తీర్చి దిద్దారు.మంగళ వారం రోజు నల్గొండ పట్టణం లో అభివృద్ధి పనులు శంకుస్థాపన,ప్రారంభం చేయటానికి మధ్యాహ్నం 3.10 నీ.లకు హెలికాప్టర్ ద్వారా 12 వ బెటాలియన్ లో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ కు చేరుకున్నారు.రాష్ట్ర పురపాలక,పట్టణ అభివృద్ధి ఐ.టి.శాఖ మంత్రి కె.టి రామారావు తో కలిసి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జి.జగదీశ్ రెడ్డి ,రాజ్య సభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్,తుంగ తుర్తి శాసన సభ్యులు గాదరి కిషోర్ తో కలిసి చేరుకున్నారు.మంత్రి కె.టి.రామారావు కు స్థానిక శాసన సభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి,దేవర కొండ శాసన సభ్యులు రవీంద్ర కుమార్,మిర్యాలగూడ శాసన సభ్యులు ఎన్.భాస్కర్ రావు,గ్రంధాలయ చైర్మన్ మల్లికార్జున రెడ్డి,జిల్లా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి జిల్లా కలెక్టర్ అర్.వి.కర్ణన్,ఎస్.పి.అపూర్వ రావు,అదనపు కలెక్టర్ లు హేమంత్ కేశవ్ పాటిల్,జె.శ్రీనివాస్ లు,పుష్ప గుచ్ఛం అంద చేసి ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం నేరుగా మర్రి గూడ బైపాస్ జంక్షన్ చేరుకుని రాష్ట్ర పురపాలక, పట్టణ అభివృద్ధిఐటి శాఖా మంత్రికె. తారక రామారావు,రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రిగుంటకండ్ల జగదీశ్ రెడ్డి లుమర్రిగూడ జంక్షన్ వద్ద 45 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న ఫ్లై ఓవర్ కు శంఖుస్థాపన. చేశారు.మర్రిగూడ జంక్షన్ వద్ద 146.60 కోట్ల వ్యయంతో నిర్మాణం పూర్తి చేసుకున్న రోడ్డు విస్తరణ మీడియన్, సెంట్రల్ లైటింగ్ , ఫుట్ పాత ల ప్రారంభించారు .90 కోట్ల తో నిర్మాణం పూర్తి చేసుకున్న ఐ .టి.హబ్ ను మంత్రులు ప్రారంభించారు.అనంతరం ఐ.టి.కంపెనీ ల ప్రతినిధులు,ఉద్యోగాలు పొందిన అభ్యర్థులతో ముఖా ముఖి సంభాషించారు.నల్గొండ పట్టణం లో ఐ.టి.హబ్ ఏర్పాటు చేయటం మాకు నల్గొండ యువతకు ఉద్యోగాలు రావడం సంతోషంగా వుందని మంత్రి తో చెప్పారు.రైల్వే ట్రాక్ వద్ద కొండా 8లో...

# భూమి ఆకాశం ఉన్నంత వరకు మరిచి పోలేని జ్ఞాపకం గద్దరన్న

## :గద్దరన్న పాట ఆట రూపం లో సజీవంగా ఉన్నారు

**1కోదాడ,అక్టోబర్ 02మనం న్యూస్:** పాట నే తూట గా శ్రమ జీవుల కోసం పేల్చిన ప్రజా యుద్ధ నౌక గద్దరన్న కోదాడ లో గద్దరన్న యాది లో సంస్మరణ సభ నిర్వహించడం అభినంద నీయం.ప్రశ్నించే గొంతుక గద్దరన్న పాట ఏపూరి సోమన్న
గద్దరన్న పాట పాడుస్తున్న పొద్దు మీద పాట తోనే తెలంగాణ వచ్చింది..నల్గొండ గద్దర్ నర్సన్న
తెలంగాణ రాజకీయ నిరుద్యోగుల రంగుల ప్రపంచం కాదు....తెలంగాణ అమర వీరుల నెత్తుటి శ్వాస ల వీలునామ...డాక్టర్ కందుల మధు భూమి ఆకాశం ఉన్నంత వరకు మరిచి పోలేని జ్ఞాపకం గద్దరన్న అని ప్రజా గాయకుడు ఏపూరి సోమన్న అన్నారు.ఆదివారం రాత్రి కోదాడ బాలుర ఉన్నత పాఠశాల లో ఓయు జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డా.కందుల మధు,తెలంగాణ యూత్ ఫోర్స్ అధ్యక్షుడు గన్నా శ్యామ్, తెలంగాణ స్టూడెంట్స్ యూనియన్ ఓయు ప్రసిడెంట్ ఎన్.ఎమ్ శ్రీకాంత్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన గద్దరన్న యాది లో తెలంగాణ ఉద్యమ కారుల సమ్మేళనం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఆట.. పాట.. మాట తో మాట్లాడారు. గద్దరన్న మరణించ లేదని పాట.. ఆట రూపం లో సజీవంగా ఉన్నారన్నారు.గద్దర్ పాట నే తూట గా శ్రమ జీవుల కోసం పేల్చిన ప్రజా యుద్ధ నౌక అన్నారు. కోదాడ లో గద్దరన్న యాది లో సంస్మరణ సభ నిర్వహించడం అభినంద నీయం అన్నారు.గద్దరన్న పాటలు ....అమ్మా తెలంగాణ మా ఆకలి కేకల గానమా అనీ పలు పాటలు పాడి అలరించారు.ప్రజా గాయకురాలు వేమూరి పుష్ప, నల్లగొండ గద్దర్ నర్సన్న గద్దర్ పాటలు పాడి



తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ని గుర్తు చేశారు.గద్దరన్న పాట 8లో...

# నాంపల్లి మండలాన్ని డివిజన్ చేయాలి

## నాంపల్లి మండలం సర్పంచ్ లు



**నాంపల్లి, అక్టోబర్ 2(మనం న్యూస్) :** పూర్వపు తాలూకా కేంద్రమైన నాంపల్లి 1982లో దేవరకొండ నుండి ప్రత్యేక తాలూకా ఏర్పడింది. నాంపల్లి ని రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయుటకు మండలంలోని సర్పంచులందరి మద్దతు తెలియజేయుట గురించిపై విషయంలో పురస్కరించుకొని తమరికి చేయు మనవి ఏమనగా ఉమ్మడి నల్లగొండ జిల్లా లో 1982 కు ముందు ఏడు తాలూకాలు ఉండగా ఉమ్మడి దేవరకొండ తాలూకా నుండి చింతపల్లి పంచాయతీ సమితి పరిధిలోని నాంపల్లి, మర్రిగూడెం, గుర్రంపోడు, చింతపల్లి మండలాలతో కూడిన నాంపల్లి ని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కీర్తిశేషులు డాక్టర్ మరి చెన్నారెడ్డి ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 8 తాలూకాలు నూతనంగా ఏర్పాటు చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 40 సంవత్సరాల క్రితం నాంపల్లి, నిడుమనూరు, కోదాడ, తుంగతుర్తి, నకిరేకల్, చండూర్, మోత్కూర్, ఆలేరు, తాలూకా కేంద్రాలుగా ఏర్పడ్డాయి. అన్ని తాలూకా కేంద్రాలు ఎంతో అభివృద్ధి సాధించగా నాంపల్లి తాలూకా మాత్రం అభివృద్ధికి ఏ రంగంలో కూడా నోచుకోలేదు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అనేక కొత్త జిల్లాలు, కొత్త మండలాలు, కొత్త రెవిన్యూ డివిజన్ లు, కొత్త గ్రామపంచాయతీలు ఏర్పాటు చేసి ప్రభుత్వాన్ని ప్రజలకు చేరువలోకి తెచ్చింది.అదేవిధంగా ఎంతో వెనకబాటుకు గురైన పూర్వపు తాలూకా కేంద్రం నాంపల్లి ని రెవిన్యూ డివిజన్ గా ప్రకటించాలని, లేదంటే దేవరకొండ రెవెన్యూ డివిజన్లోనే కొనసాగించాలని, చండూరు నూతన రెవిన్యూ డివిజన్లో చేర్చవద్దని , అఖిలపక్షాలు, ప్రజా సంఘాలు, నాంపల్లి రెవిన్యూ డివిజన్ సాధన సమితి ఆధ్వర్యంలో గత 19 రోజులుగా నాంపల్లి అంబేద్కర్ చౌరస్తాలో వివిధ రూపాలలో నిరసన తెలియజేస్తూ, నిరవధిక నిరాహార దీక్షలు చేయడం జరుగుతుంది. బందు కూడా సంపూర్ణంగా జరిగింది. జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. ఒకవైపు న్యాయపోరాటం కూడా జరుగుతుంది. నాంపల్లి మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులుగా, మల్లపు రాజు పల్లి సర్పంచిగా రెవిన్యూ డివిజన్ సాధన ఉద్యమానికి మీ వంతు కర్తవ్యం గా సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ, అన్ని గ్రామ పంచాయతీలలో తీర్మానాలు చేసి ఉద్యమ శిబిరానికి వచ్చి ఈ యొక్క మద్దతు తెలియజేస్తూ తీర్మానపు కాపీలను అందజేయవలసిందిగా తమరిని కోరుచున్నాము. తీర్మానాలకు సంబంధించి ఎలాంటి బలవంతం లేదు. ప్రస్తుతం రెవిన్యూ డివిజన్ సాధన కోసం నాంపల్లి లో కొనసాగుతున్న ఉద్యమం ప్రభుత్వానికి వ్యతిరేకమైనది కాదు. కేవలం ఈ ప్రాంత అభివృద్ధి, సంక్షేమం కోసమే రెవిన్యూ డివిజన్ సాధన ఉద్యమం కొనసాగుతుందని తెలియజేస్తున్నారు

# ప్రభుత్వసంక్షేమ పథకాలు అందివ్వాలని ముదిరాజుల బైక్ ర్యాలీ



**వేములపల్లి అక్టోబర్ 2 ( మనం న్యూస్):** ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ముదిరాజులకు అందించడంతో పాటు ముదిరాజుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం మండలంలోని రావులపెంట గ్రామం నుంచి మిర్యాలగూడకు బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడుతూ పాలకులు మారిన ముదిరాజుల బతుకులు మారడం లేదని అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా ముదిరాజులను బీసీ(ఏ)లో చేర్చాలని పోరాటాలు చేస్తున్న పట్టించుకోవడం లేదన్నారు ముదిరాజులలో నిరుపేద కుటుంబాలకు చెందిన వారికి సంక్షేమ పథకాలు అందించి ఆదుకోవాలని అన్నారు. గృహ లక్ష్మి, బీసీ బందుతో పాటుగా మత్స్య కార్మికులకు వాహనాలు ,వలలు అందివ్వాలని, కమ్యూనిటీ భవనాలు నిర్మించాలని కోరుతున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో ముదిరాజుల సంఘం అధ్యక్షుడు పసుల రమేష్, ఉపాధ్యక్షుడు యాట సైదులు, కార్యదర్శి మద్దెబోయిన నారాయణ,డైరెక్టర్లు ఉత్తర్ల వెంకన్న,చీమల వెంకన్న, పిట్టల శ్రీనివాస్, మళ్ళెం లక్ష్మి, పసుల వెంకన్న, చీమల భద్రయ్య,ముదిరాజులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి యోగా పోటీలకు ఎంపికైన సౌమ్య విద్యామందిర్ విద్యార్థులు



**చిట్యాల, అక్టోబర్ 02(మనం న్యూస్ ):** నల్లగొండ జిల్లా యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన జిల్లా స్థాయి యోగాసన పోటీలలో చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని సౌమ్య విద్యామందిర్ ఉన్నత పాఠశాలకు చెందిన తొమ్మిది మంది విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు రుద్రారపు మల్లేష్ తెలిపారు. జిల్లాస్థాయిలో ఉత్తమ ప్రతిభను కనబర్చిన విద్యార్థులకు జిల్లా విద్యాధికారి బొల్లారం భిక్షపతి, జిల్లా యోగా అసోసియేషన్ అధ్యక్షుడు కుంభం నర్సిరెడ్డి, కార్యదర్శి నంద్యాల నర్సిరెడ్డి బంగారు పతకాలను అందజేశారు. అండర్ 8 –10 బాలుర విభాగంలో చిలివేరు శ్రీరాం, మెట్టు యశ్వంత్ అండర్ 10–12 బాలికల విభాగంలో మెట్టు వర్షిత, బాలుర విభాగంలో కొండ విశ్వసాయి, రుద్రారపు శివసాయి, బొమ్మగోని హేమంత్, 12–14 బాలికల విభాగంలో కొండ అఖిల, బాలుర విభాగంలో మెట్టు మణికుమార్, ఆవుల వంశీ ఎంపికయ్యారు. వీరు రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొననున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బొడిగె విజయ్ కుమార్ ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

# స్వాతంత్ర్యం సాధించిన నాయకులలో అగ్రగణ్యుడు మహాత్మా గాంధీ

## :కొమరబండ నుండి దుర్గాపురం వరకు మహాత్మా గాంధీ రోడ్డుగా నామకరణానికి ఓకే

## :సత్యమేవ జయతే సేవాసమితి ఆధ్వర్యంలో గాంధీ 154వ జయంతి వేడుకలు

## ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



**కోదాడ అక్టోబర్ 02మనం న్యూస్:** స్థానిక బస్టాండ్ సెంటర్లో గల మహాత్మా గాంధీ విగ్రహం వద్ద సత్యమేవ జయతే సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు నాదెళ్ల బాలకృష్ణ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ 154వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ పాల్గొని గాంధీ విగ్రహం వద్ద కొబ్బరికాయ కొట్టి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్.అనంతరం ఆయన మాట్లాడుతూ ఆంగ్లేయుల పాలననుండి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన నాయకులలో అగ్రగణ్యుడు. ప్రజలు అతన్ని మహాత్ముడని, జాతిపిత అని గౌరవిస్తారు. సత్యము,అహింసలు గాంధీ నమ్మే సిద్ధాంత మూలాలు.సహాయ నిరాకరణ,సత్యాగ్రహము అతని ఆయుధాలు అన్నారు కొల్లాయి కట్టి, చేత కర్రబట్టి,నూలు వడకి,మురికివాడలు శుభ్రం చేసి అన్ని మతాలూ, కులాలూ ఒకటే అని చాటాడని అన్నారు.ఆ కాలంలోనే గాంధీని ప్రజలు ప్రేమతో ‘బాపు‘అనీ,‘మహాత్ముడు‘ అనీ పిలుచుకొనసాగారు. హింసకు ప్రతిహింస అనేది గాంధీ దృష్టిలో దుర్మార్గము అని అన్నారు. అనంతరం సత్యమేవ జయతే సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ కొమరబండ నుండి దుర్గాపురం వరకు మహాత్మా గాంధీ రోడ్డు(ఎంజీ రోడ్డు)గా నామకరణం చెయ్యమని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ని అడగగా వెంటనే స్పందించిన ఓకే చెప్పిన ఎమ్మెల్యేకు హర్షం వ్యక్తం చేసిన సేవా సమితి సభ్యులు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రామారావు,పుట్టా సురేంద్రబాబు,తేజ జానకి రామయ్య,భాస్కర్,భరణి రెడ్డి, రహీం, రవితేజ, వీరభద్రరావు,వీరబాబు,శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీసీ గురుకులంలో గాంధీ జయంతి కార్యక్రమాలు



**నాగార్జునసాగర్ అక్టోబర్ 2 మనం న్యూస్ :** మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ బీసీ గురుకుల కళాశాల పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన గాంధీ జి వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ఏటీపీ రమేష్ మాట్లాడుతూ స్వాతంత్ర సంగ్రామంలో వెనకంజ వేయకుండా అనేక సత్యాగ్రహాలు చేసి భారతదేశానికి స్వాతంత్రం రావడంలో గాంధీజీ పాత్ర గురించి తెలియజేశారు ఈ కార్యక్రమంలో కళాశాల పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు

# మాజీ ఎమ్మెల్యే బాలు నాయక్ పరామర్శ



**చింతపల్లి అక్టోబర్ 2 (మనం న్యూస్):** చింతపల్లి మండలం నసర్లపల్లి గ్రామానికి చెందిన సన్నాయిల శ్రీశైలం బొడ్డు శ్రీనివాస్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న దేవరకొండ మాజీ ఎమ్మెల్యే నేను బాలు నాయక్ సోమవారం వారి కుటుంబ సభ్యుల్ని పరమర్శించి ఓదార్చారు. ఇలా అర్థం తరంగా మృతి చెందడం చాలా బాధాకరమని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన వెంట మహమ్మద్ సిరాజ్ ఖాన్, చింతపల్లి సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణ్, మాజీ జెడ్పిటిసి సభ్యులు జటావత్ హరిలాల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకుడు కొండూరి పవన్ కుమార్, నారాయణ నాయక్, చింతపల్లి ఎంపీటీసీ సభ్యులు సదానందం, పి ఏ సి ఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, గోవింద్ గిరి, నసర్లపల్లి ఎంపీటీసీ సభ్యురాలు చెట్టుపల్లి కృష్ణమ్మ రాములు, నసర్లపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు దాసరి రాజు, ఉప సర్పంచ్ సలీం, ప్రశాంతి పూరి తండా గ్రామ శాఖ అధ్యక్షుడు బాణావత్ రవి, మాజీ సర్పంచ్ పల్ల వెంకటయ్య, గార్లపాటి వెంకటయ్య, మండే వెంకటయ్య, కే .వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు

# గుగులోతు వాచ్యా కుటుంబాన్ని పరామర్శించిన ఉత్తమ్



**చింతలపాలెం మండలం అక్టోబర్ 2 (మనం న్యూస్ ):**–చింతలపాలెం మండలం, కొత్తగూడెం తండాలో ఇటీవల భూ తగాదాలు వల్ల హత్యకు గురైన స్వర్గీయ గుగులోతు వాచ్యా కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎంపీ. వారి కుటుంబానికి లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందించారు అంతేకాకుండా వారి పిల్లల చదువుకు అన్ని రకాలుగా సహాయ సహకారం చేస్తానని కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి వారికి మాటిచ్చారు.

# గాంధీ అడుగుజాడల్లో నడవటమే ఆయనకు ఇచ్చే నివాళి

## ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్.



**పెద్దఅడిశర్లపల్లి:అక్టోబర్ 02(మనం న్యూస్) :** మహాత్మాగాంధీ అడుగుజాడల్లో మనమంతా నడవటమే మనం మహాత్ముడి కి ఇచ్చే ఘనమైన నివాళి అని దేవరకొండ శాసన సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.సోమవారం మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా పి.ఏ.పల్లిలో గాంధీ విగ్రహానికి పూలవమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ... మహాత్మాగాంధీ అడుగుజాడలలో నేటి యువతరం నడవాలని,అహింసా మార్గంతోనే స్వాతంత్ర్యం తీసుకువచ్చిన మహోన్నత వ్యక్తి జాతిపిత గాంధీ మహాత్ముడు సామాజిక రుగ్మతలు లేకుండా దేశం అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేసిన మహాత్మ గాంధీ అడుగుజాడల్లో నేటి తరం యువత నడవలన్నారు.సత్యం,అహింసా, ధర్మం, మార్గాలలో నడిచిన బాపూజీ కుల,మతవర్గ విభేదాలు లేని అభివృద్ధి చెందిన భారతదేశాన్ని కలలు కనటమే కాకుండా అందుకు కృషి చేస్తూ అమరులయ్యారన్నారు.అందుకే గాంధీజీని నేటికి ప్రపంచ వ్యాప్తంగా కోలుచుకుంటారన్నారు.వారిని జాతిపితగా కొలుస్తామని ఉద్బోదించారు.సామాజిక మార్పు కోసం ఆయన అహర్నిషలు శ్రమించారని గాంధీచూపిన బాటలో నడవటానికి ప్రతి ఒక్కరూ శాయశక్తుల కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ వంగల ప్రతాప్ రెడ్డి,zఅఇఖ చైర్మన్ వెల్గూరి వల్లపు రెడ్డి,మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ముచ్చర్ల ఏడుకొండలు,స్థానిక సర్పంచ్ గొర్ల సైదమ్మ శ్రీను,అర్వపల్లి సరిత,నరసింహ పార్టీ నాయకులు పాల్వాయి రంగారెడ్డి,తెర మణిపాల్ రెడ్డి,మద్దిమడుగు కర్ణయ్య,బొడ్డుపల్లి మహేందర్,ఎర్ర యాదగిరి,బూరం గురవయ్య,బొల్లిగొర్ల కొండల్ యాదవ్,దయాకర్ రెడ్డి,బోయా సుధాకర్ రెడ్డి,అమరెందర్, రవి,మల్లేష్,తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ గుడిలో ప్రత్యేక పూజలు చేసిన శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి



**చిట్యాల, అక్టోబర్ 02(మనం న్యూస్ ):** మహాత్మా గాంధీ 154వ జయంతి సందర్భంగా నేడు చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలో గాంధీ టెంపుల్ లో జరిగిన జయంతి వేడుకలకు తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా గాంధీ టెంపుల్ లో ఆయన గాంధీజీ విగ్రహానికి నివాళులు అర్పించి, ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం గాంధీ ట్రస్ట్ తరుపున జోగినిపల్లి శ్రీనివాస్ రావు ,పొన్నపాటి ఈశ్వర్ రెడ్డి ,వజ్రాల రామలింగచారీ లకు జీవన సాఫల్య పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గాంధీ టెంపుల్ నిర్వాహకులు, మాజీ ఐ ఆర్ యస్ భూపాల్ రెడ్డి ,ఆయన సతీమణి సీతా, మేనేజింగ్ ట్రస్టీ శ్రీపాల్ రెడ్డి ,వి. కృష్ణా రెడ్డి , ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు వనమ వెంకటేశ్వర్లు , చిట్యాల రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు హనుమంతు , తదితరులు పాల్గొన్నారు .

# కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలు



**వేములపల్లి అక్టోబర్ 2 ( మనం న్యూస్):** జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని సోమవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు మాలి కాంత రెడ్డి ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి పూలవమాలలు వేసినివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ దేశ స్వాతంత్ర ఉద్యమంలో గాంధీజీ కీలక పాత్ర పోషించారని, మహాత్మా గాంధీ ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అహింస శాంతియుత మార్గంలో నడిచి స్వాతంత్రాన్ని సాధించి పెట్టిన గాంధీ అడుగుజాడలో యువత నడుచుకోవాలని ఆయన కోరారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని ఆయన తన ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఓబిసి సెల్ మండల అధ్య క్షులు కోలా పెద్ద సైదులు , ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పుట్టల కొమ్ము వెంకన్న , మాజీ ఎంపీటీసీ గంజి శ్రీనివాస్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు తంగెళ్ల సత్తిరెడ్డి, మైనార్టీ అధ్యక్షుడు హాజీ, ఆమనగల్ గ్రామ శాఖ అధ్యక్షుడు మిన్నయ్య, కాంగ్రెస్ మండల నాయకులు పుట్టల గురువయ్య, తిమ్మాపురం సైదులు, పాల్గొన్నారు..

# కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు



**మేళ్లచెరువు, అక్టోబర్ 2 (మనం న్యూస్):** జిల్లా మేళ్లచెర్వుల ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి సమక్షంలో టిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ శివాలయ కమిటీ చైర్మన్ గజ్జెల శంకర్ రెడ్డి, ప్రస్తుత జిల్లా రైతు సమన్వయ కమిటీ మెంబర్ గజ్జెల జ్యోతి మరి కొంత మంది ముఖ్య నాయకులు లకు సామాజిక వర్గం నుంచి ముస్లిం సామాజిక వర్గం నుంచి రెడ్డి సామాజిక వర్గం నుంచి ఒక్కో సామాజిక వర్గంలో 50 కుటుంబాల వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వందలాది మంది కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున ఉత్తమ్ కు ఘన స్వాగతం పలికారు. భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సంద్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ ఏ క్షణంలోనైనా ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అవుతుందన్నారు.రానున్న శాసన సభ ఎన్నికల్లో 70 సీట్లతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుంది.తెలంగాణతో పాటు మిగతా నాలుగు రాష్ట్రాల్లో కూడా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది.రాహుల్ ప్రధాని అవడానికి ఈ 5రాష్ట్రాల్లో ఎన్నికలే తొలిమెట్టు.మహిళా రిజర్వేషన్ బిల్లు భాజపా ఎన్నికల కోసమే ప్రవేశ పెట్టింది.మహిళా బిల్లు సోనియా గాంధీ మానస పుత్రిక.మేం సంపూర్ణ మద్దతు ప్రకటించాం.మహిళా రిజర్వేషన్ బిల్లు ఈ ఎన్నికల్లోపే అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుంది.పైన పెద్ద మోదీ ఉంటే కెసిఆర్ చిన్న మోదీలా తయారయ్యాడు.దళితులకు మూడు ఎకరాల భూమి ఇవ్వలేదు కానీ ఇక్కడ ఎమ్మెల్యే సైదిరెడ్డి 300 ఎకరాల భూమి సంపందించిండు.మేం నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను డబ్బా ఇళ్లు అని హేళన చేసిన కెసిఆర్ ఇంతవరకు ఒక్క ఇల్లు కూడా నిర్మించి ఇవ్వలేదు.ముస్లింలకు రిజర్వేషన్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే.ఒక్క ముదిరాజ్ సామాజిక వర్గానికి టికెట్ కేటాయించలేదు.ఒక్క మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేకు మంత్రి పదవి లేదు.హుజూర్ నగర్ కి చెందిన వైన్ షాప్ నిర్వాహకులనుండి ఒక్కో షాప్ వద్ద నుంచి 6లక్షల రూపాయిల లంచం ఎమ్మెల్యే సైదిరెడ్డి వసూలు చేశారని తెలిపారన్నారు.రైస్ మిల్లర్ల దగ్గర నుంచి కూడా డబ్బులు డిమాండ్ చేస్తున్నాడట

పోలీసులు జాగ్రత్త ఎక్స్ట్రా లు చేయవద్దు. అక్రమ కేసులు పెడితే ఊరుకునే సమస్య లేదు.ఎన్నికల తరువాత వడ్డీతో సహా తిరిగి చెల్లిస్తాం.తప్పుడు కేసులు నమోదు చేసి, భయ భ్రాంతులకు గురిచేసి పోలీసులే టిఆర్ఎస్ పార్టీ కండువా కప్పేలా ప్రోత్సహిస్తున్నారు.మేళ్ళచెరువు మండల అభివృద్ధిలో నా పాత్ర కీలకం.సాగర్ ఎడమ కాలువ రైతులకు నీళ్ళు లేక పంటలుఎండి పోతున్నాయి..నేను వేయించిన లిఫ్టులు మూలన పడేశారన్నారు. 24 గంటల విద్యుత్తు విషయంలో ప్రభుత్వం అబద్ధాలు ఆడుతోంది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒట్టే సైదేశ్వరరావు గోవిందరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# మహోన్నత వ్యక్తి జాతిపిత మహాత్మాగాంధీ

## – మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి



**చిట్యాల, అక్టోబర్ 02(మనం న్యూస్ ):** చిట్యాల మున్సిపాలిటీలోని మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలవమాలలు వేసి నివాళులర్పించిన మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి. చైర్మన్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ అడుగుజాడల్లో నేటి యువతరం నడవాలని, మహత్మ గాంధీ అడుగుజాడల్లో నడవడమే ఆయనకిచ్చి ఘనమైన నివాళి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మందడి రామదుర్గారెడ్డి ,మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి , మరియు కౌన్సిలర్లు ఆప్షన్ నెంబర్లు మాజీ ప్రజా ప్రతినిధులు మున్సిపల్ ఎంప్లాయిస్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు



**చిట్యాల, అక్టోబర్ 02(మనం న్యూస్ ):** మహాత్మ గాంధీ అడుగుజాడల్లో నడవటమే ఆయనకు ఇచ్చే ఘనమైన నివాలి. మహాత్మాగాంధీ అడుగుజాడల్లో మనమంతా నడవటమే మనం మహాత్ముడి కి ఇచ్చే ఘనమైన నివాళి. చిట్యాల మండలంలోని పెద్ద కాపర్తి గ్రామంలోని మహాత్మా గాంధీ గుడిని దర్శించి, జయంతి సందర్భంగా మహాత్మాగాంధీ విగ్రహానికి పూలవమాల వేసి నివాళులర్పించారు. మహాత్మాగాంధీ అడుగుజాడలలో నేటి యువతరం నడవాలని, అహింసా మార్గంతోనే స్వాతంత్ర్యం తీసుకువచ్చిన మహోన్నత వ్యక్తి జాతిపిత గాంధీమహాత్ముడేనన్నారు. సత్యం, అహింసా, ధర్మం, మార్గాలలో నడిచిన బాపూజీ కుల, మతవర్గ విభేదాలు లేని అభివృద్ధి చెందిన భారతదేశాన్ని కలలు కనటమే కాకుండా అందుకు కృషి చేస్తూ అమరులయ్యారన్నారు. నేటికి ప్రపంచ వ్యాప్తంగా కోలుచుకుంటారన్నారు.ఈ కార్యక్రమంలో చిట్యాల మున్సిపాలిటీ టౌన్ అధ్యక్షులు జెడల చిన్న మల్లయ్య యాదవ్, చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీ నరసింహ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాటం వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఉమా శంకర్, బోడ స్వామి , చిట్యాల మాజీ ఎంపీటీసీ ఎద్దులపురి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.మాజీ వార్డ్ నెంబర్ శ్రీశైలం ,ఓబీసీ అధ్యక్షుడు మహాలింగం, కృష్ణ , మెట్టు మనోహర్, దేశపాక సాయి, కృషయ్య , అశోక్ , నీలకంఠం నరేష్,నాయకులు , కార్యకర్తలు , ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# తాళ్లవెల్లంలలో గాంధీ జయంతి వేడుకలు



**చిట్యాల, అక్టోబర్ 02 (మనం న్యూస్ ):** చిట్యాల మండలం తాళ్ల వెళ్ళాంల గ్రామంలో గాంధీ జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. భారతదేశానికి అహింస మార్గాన స్వాతంత్రం తీసుకు వచ్చిన మహాత్మా గాంధీ త్యాగం మరువలేనిదని, గాంధీజీ చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చికిలం మెట్ల సైదులు పూలమాలలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జోగు చంద్రమౌళి, చికిలంమెట్ల పెద్దులు, షేక్ సలీం, దొడ్డి ముత్తయ్య, నల్లబెల్లి హరికుమార్, నల్లవెల్లి సురేష్, అరిగే రాములు, షేక్ సలీం, దొడ్డి కోటేష్, నల్లవెల్లి నరేష్, నల్లవెల్లి ఉషయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుర్మేడు గ్రామంలో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

**చింతపల్లి అక్టోబర్ 2 (మనం న్యూస్):** జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని చింతపల్లి మండలం కుర్మేడ్ గ్రామంలో సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ మేరకు గ్రామ పంచాయతీ కార్యాలయం



వద్ద న్యూట్రీషన్ పార్కులో తన స్వంత నిధులతో ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలతో సత్కరించి,అనంతరం ప్రత్యేక గ్రామసభ ఏర్పాటు చేయటం జరిగింది. సర్పంచి అధ్యక్షతన ఉపాధిహామీ పనులపై, గ్రామ అభివృద్ధిపై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు..ఈ కార్యక్రమంలో యం.పి.టి.సి. కుంభం శ్వేత శ్రీశైలం గౌడ్,పంచాయతీ కార్యదర్శి జి.వంశీ,వార్డు సభ్యులు పి.అయోధ్య,కె.రాములు, సి.యచ్.పార్వతమ్మ జంగయ్య,వి.జంగయ్య,కో ఆప్షన్ సభ్యులు పి.లక్ష్మయ్య,కె.బజారు,రైతు సమన్వయ సమితి సభ్యులు నాదిరి శ్రీశైలం, మాజీ యం.పి.టి.సిలు ఉప్పు శ్రీశైలం,పాగకు సోమప,మైనారిటీ అధ్యక్షులు చాంద్ పాషా,విద్యుత్ శాఖ లైన్మెన్ యాదగిరి,సి.యచ్. పెద్దిరాజు,కె.లాలయ్య,కె.జంగయ్య.బి.బాలయ్య, లక్ష్మీ పతి, బుర్రి యాదయ్య, కె.రామకృష్ణ,కె.అభిలాష్,కె.రాజు,జి. శ్రీరాములు,గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బీఎస్పీ నాయకుల అక్రమ అరెస్టులను ఖండించండి

### బిఎస్పి జిల్లా అధ్యక్షులు పూదరి సైదులు




**నల్గొండ –అక్టోబర్ 2 (మనం న్యూస్ ) :** నల్లగొండకు నేడు ఐటి శాఖ మంత్రి కేటీఆర్ పర్యటనలు సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీ చేస్తున్న పోరాటాలను చూసి టిఆర్ఎస్ నాయకులు భయపడి బీఎస్పీ నాయకులను వంటపాక యాదగిరి పెరిక అభిలాష్ చాంద్ పాషా వినోద చారి వంటి వారిని అరెస్టు చేయడం యావత్ బహుజన సమాజం ఖండిస్తున్నదని, నల్లగొండ జిల్లా బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు పూజారి అన్నారు. బహుజన్ సమాజ్ పార్టీ కార్యాలయం జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనేకమంది అమరుల త్యాగాల ఫలితంగా ఏర్పడ్డ తెలంగాణ లో కెసిఆర్ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొమ్మిదేళ్లలో రకరకాల సంక్షేమ పథకాల పేరు తో రాష్ట్ర ధనాన్ని దోచుకొని దాచుకోవటమే తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదని అన్నారు. రాష్ట్రంలో గ్రూప్ పరీక్ష వన్ పలుమార్లు రద్దు, నిరుద్యోగ భృతి వైఫల్యం, మెగా డిఎస్ డీఎస్సీ , డబుల్ బెడ్ రూమ్ లు, స్మశాన వాటికల పేరా ప్రకృతి వనాల పేర రైతు వేదికల పేరా దళిత భూములను అన్యాక్రాంతం చేసి, దళిత బంధు, రైతుబంధు, బంధు బీసీ బందు, గృహలక్ష్మి లో వంటి పథకాలల లోపించడం వల్ల ప్రజల్లో బిల్లు బిగుతున్న వ్యతిరేకతను మూట కట్టుకొని ప్రజా ప్రజల పక్షాన పోరాడే ఉద్యమకారులపై అక్రమ కేసులు పెట్టి , తెలంగాణ రాక్షస పాలన కొనసాగిస్తున్నారని ఈ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారు ప్రశ్నించడం వల్లనే బహుజన్ సమాజ్ పార్టీ నాయకులను కార్యకర్తలను అరెస్టులతో అడ్డుకోవడం హేయమైన చర్యని అన్నారు. అంతిమంగా బహుజన్ సమాజ్ పార్టీని ఎదుగుదలను చూసి కెసిఆర్ ప్రభుత్వం భయపడి అక్రమ అరెస్టులకు తెరలేపిందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జీలు ఆదిమల్ల వర్ధన్ , పంబాల అనిల్ కుమార్, కోడి భీం ప్రసాదు, కత్తుల కాన్షీరామ్, జిల్లా మహిళా నాయకురాలు పోకల ఎలిజబెత్ గోస్కొండ కవిత తదితరులు పాల్గొన్నారు. కుమార్ ,నాయకులు మండల నాయకులు నియోజకవర్గ నాయకులు మండల నాయకులు సెక్టార్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో ఎస్ పి ఎఫ్ కానిస్టేబుల్ గుండెపోటుతో మృతి.

**నాగార్జునసాగర్ అక్టోబర్ 2 మనం న్యూస్:** నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ ప్రత్యేక రక్షణ దళంలో కానిస్టేబుల్గా విధులు నిర్వహిస్తున్న నాగరాజు(28) సోమవారం గుండెపోటుతో మృ తి చెందాడు. తన సహచర భద్రత సిబ్బంది



ఇచ్చిన సమాచారం మేరకు వివరాల్లోకెళితే నల్గొండ జిల్లా నేరేడుచర్ల గ్రామానికి చెందిన నాగరాజు 2018 నుండి నాగార్జునసాగర్ ప్రాజెక్టు భద్రత దళంలో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నాడు. అయితే నాగరాజు ఎప్పటిలాగే సోమవారం ఉదయం నాగార్జునసాగర్ ప్రాజెక్టు పై విధులు నిర్వహిస్తున్న సమయంలో చాతిలో నొప్పి వస్తుందని తన సహచర పోలీసు సిబ్బందికి తెలియజేయడంతో వెంటనే వారు చికిత్స కోసం స్థానిక ఏరియా ప్రభుత్వ కమల నెహ్రూ ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రిలో వైద్యులు పరీక్షలు నిర్వహించి చికిత్స చేస్తున్న సమయంలో కానిస్టేబుల్ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఇతనికి 20 రోజుల క్రితమే వివాహం కావడం గమనార్హం . కానిస్టేబుల్ నాగరాజు మృతి చెందిన విషయం తెలుసుకున్న ఆర్ఐ భాస్కర్ , జూనియర్ అసిస్టెంట్ రవి,అతని సహచర పోలీసు సిబ్బంది ఆస్పత్రికి చేరుకుని మృతదేహాన్ని సందర్శించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మట్టి ఖర్చుల కింద 20 వేల రూపాయలు అందించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## యాదగిరిగుట్ట అంగన్వాడి ఉద్యోగుల సమ్మెకు సంఘీభావం తెలిపిన బీర్ల ఐలయ్య

**యాదగిరిగుట్ట ,అక్టోబర్ 2 (మనం న్యూస్) :** అంగన్ వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని వారు చేస్తున్న సమ్మెకు యాదగిరిగుట్ట మండల కేంద్రంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీర్ల ఐలయ్య సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్ వాడిల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరారు.కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేసారు.పెన్షన్ ఐఎస్ ఐ సదుపాయం కల్పించాలని కోరారు.సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ చెల్లించాలని డిమాండ్ చేశారు.రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు రూ. 10 లక్షలు,హెల్పర్లకు రూ. 5 లక్షలు చెల్లించాలన్నారు.వేతనంలో సగం పెన్షన్ నిర్ణయించాలని,60 సంవత్సరాలు దాటిన అంగన్ వాడీ ఉద్యోగులు, వాలంటరీ రిటైర్మెంట్ కోరితే బెనిఫిట్స్ కల్పించాలని డిమాండ్ చేశారు.ప్రమాద బీమా సౌకర్యం రూ. 5లక్షలు చెల్లించాల ప్రభుత్వం డిమాండ్ చేస్తూ వారికి నిరసన



ఖర్చుల నిమిత్తం కోసం పదివేల రూపాయలను విరాళం అందజేసారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ముచ్చర్ల మల్లేష్ యాదవ్ గుండ్లపల్లి భరత్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బంధారపు బిక్షపతి గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆరే యాదగిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## రోడ్డెక్కిన వైద్య సిబ్బంది

### :జీవో నెంబర్ ఎం.ఎస్ 142 రద్దు చేయాలి.

**కోదాడ,అక్టోబర్ 02 మనం న్యూస్:** వైద్య మరియు ఆరోగ్య శాఖలో హేతుబద్ధీకరణ పేరుతో డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ కార్యాలయాల ఎత్తివేత మరియు సిబ్బంది బదిలీల కు ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ ఎంఎస్ 142 ను బేషరతుగా రద్దు చేయాలని 142 జీవో రద్దు కమిటీ సూర్యాపేట జిల్లా



ప్రతినిధులు కోదాడ పట్టణంలోని బస్టాండ్ వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం విగ్రహం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా 142 జీవో రద్దు కమిటీ గౌరవాధ్యక్షులు డాక్టర్ నిరంజన్,డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ 142 జీవోతో వైద్య ఆరోగ్యశాఖ ఉనికి కోల్పోతుందన్నారు.ప్రజల ఇంటి ముంగిటకు ఆరోగ్య సేవలు అందిస్తున్న శాఖను నిర్వీర్యం చేయడం విరమించుకోవాలని విజ్ఞప్తి చేశారు.142 జీ.వో రద్దు స్టీరింగ్ కమిటీ నాయకులు యాతాకుల మధుబాబు, అంజయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ఆరోగ్యశాఖలో ఇటువంటి జీ.వో గొడ్డలి పెట్టని అన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ్,డాక్టర్ లక్ష్మీ ప్రసన్న,డాక్టర్ ధర్మతేజ,డాక్టర్ నవ్య,ముక్కా శ్రీను,మహేష్,కృష్ణ, అంజన్న,డాక్టర్ వైష్ణవి,డాక్టర్ ఫర్హీన్ ,త్రినాధ్, లింగయ్య, శైలజ,ఆరోగ్య కార్యకర్తలు విజయలక్ష్మి, ఇందిరా, రాగసుధా, మంగ, మహేశ్వరి, కళ్యాణి,కల్పన,మార్తా,రాధా,కళావతి,కల్పన,నీరజ,జ్యోతి,ధనమ్మ ,కనకదుర్గ, వెంకటనారాయణ,శ్రీదేవి,రత్న మేరీ,సుబ్బు,సురేంద్ర ,రాము ,కోటేశ్వరరావు ఉన్నారు.

## మహాత్ముని ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలి

### – జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి

**భువనగిరి, అక్టోబర్ 2 (మనం న్యూస్):** మహాత్ముని ఆశయాలను, ఆదర్శాలను అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం నాడు



జాతిపిత మాహాత్మా గాంధీ జయంతి సందర్భంగా కలెక్టరేట్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో మహాత్ముని చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్యగ్రహమే అయుధంగా, అహింస, శాంతి మార్గములో దేశానికి స్వాతంత్ర్య సముపార్జ చేసిన మహానీయుడు మహాత్మ గాంధీ అని, వారి ఆశయాలను, ఆదర్శాలను అందరూ స్ఫూర్తిగా తీసుకొని వారు చూపిన మార్గంలో నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎ.భాస్కరరావు, జిల్లా రెవెన్యూ అధికారి పద్మజారాణి, జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్యాంసుందర్, రోడ్లు భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శంకరయ్య, సామాజిక కార్యకర్తలు బంటు రామచంద్రయ్య, కడారి వెంకటేష్, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



## గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన సర్పంచ్ మిర్యాల వెంకటేశ్వర్లు.

**మునుగోడు అక్టోబర్ 02(మనం న్యూస్) :** మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం రోజున గాంధీ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సర్పంచ్ మీర్యల వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా మాట్లాడుతూ గాంధీజీ స్వతంత్రం తెచ్చిన మహనీయుడని కొని ఆడారు. ఈ కార్యక్రమంలో. గ్రామపంచాయతీ కార్యదర్శి మురళీమోహన్, మాధగోని వెంకటేశ్వర్లు, దత్తు, రెడ్డిమల్ల యాదగిరి, జడిగం సతీష్, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ గాంధీ అడుగుజాడల్లో నడవటమే ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళి

### –ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**నకిరేకల్, అక్టోబర్ 02,(మనం న్యూస్)** : మహాత్మాగాంధీ అడుగుజాడల్లో మనమంతా నడవటమే మనం మహాత్ముడి కి ఇచ్చే ఘనమైన నివాళి అని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు.సోమవారం నకిరేకల్ పట్టణంలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మహాత్మాగాంధీ అడుగుజాడలలో నేటి యువతరం నడవాలని, అహింసా మార్గంతోనే స్వాతంత్ర్యం తీసుకువచ్చిన మహోన్నత వ్యక్తి జాతిపిత గాంధీ మహాత్ముడేనన్నారు.సత్యం, అహింసా, ధర్మం, మార్గాలలో నడిచిన బాపూజీ కుల, మతవర్గ విభేదాలు లేని అభివృద్ధి చెందిన భారతదేశాన్ని కలలు కనటమే కాకుండా అందుకు కృషి చేస్తూ అమరులయ్యారన్నారు.నేటికి ప్రపంచ వ్యాప్తంగా కోలుచుకుంటారన్నారు.ఈ కార్యక్రమంలో నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్, కౌన్సిలర్లు,ప్రజా ప్రతినిధులు,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు



**గుండాల, అక్టోబర్ 2(మనం న్యూస్)** : జాతిపిత మహాత్మా గాంధీ జన్మదిన సందర్భంగా సోమవారం రోజున మండల కేంద్రంలోని గ్రంథాలయ ఆవరణలో గల గాంధీ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిందం వరలక్ష్మి ప్రకాష్ పంచాయతీ కార్యదర్శి రమేష్ ఆర్యవైశ్య మండల అధ్యక్షుడు బజ్జూరి నాగరాజు ఇమ్మడి దశరథ తాడిశెట్టి ప్రభాకర్ శ్యామ్ శెట్టి శ్రీనివాస్ భువనగిరి మల్లేష్ బుక్క సుధాకర్ బుక్కా బాల లింగం లింగమూర్తి ఎండి అబ్బాస్ సతీష్ చందు సంతు సందీప్ శ్రీను రమేష్ తదితరులు పాల్గొన్నారు

## గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

### ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి



**బీబీనగర్: సెప్టెంబర్2, (మనం న్యూస్)** : గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించి సమగ్రా అభివృద్ధికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంతో పాటు రాయరావుపేట, జియాపల్లి, జమీలాపేట్, జంపల్లి తదితర గ్రామాల్లో ఎమ్మెల్యే సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఓపెన్ జిమ్ ల ప్రారంభోత్సవాలు, సీసీ రోడ్లు, కమ్యూనిటీ హాలుల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్, జడ్పీటీసీ గోలి ప్రణీతాపింగల్ రెడ్డి, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ మల్లగారి భాగ్యలక్ష్మి శ్రీనివాస్, బొర్ర సంతోషారమేష్, కొమ్మిడి ప్రేమలత సుభాష్ రెడ్డి, ఎంపీటీసీలు, పార్టీ మండల అధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాసులు, ప్రధానకార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి, పట్టణ శాఖ అధ్యక్షుడు నారగోని మహేష్ గౌడ్, ఉపసర్పంచ్ దస్తగిరి, వార్డు సభ్యులు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## గాంధీ విగ్రహానికి ఆశావర్కర్ల వినతి



**దామరచర్ల, అక్టోబర్ 2 (మనం న్యూస్)** : మండల కేంద్రంలో ఆశా వర్కర్ల సమ్మె 8వ రోజుకు చేరుకున్న సందర్భంగా సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మహాత్మా గాంధీ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో సిఐటి మండల కన్వీనర్ దయానంద మాట్లాడుతూ ఆశాలకు కనీస వేతనం 26000 రూపాయలు ఇవ్వాలని అదేవిధంగా ఆశాలకు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వారికి ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఆరోగ్య భీమా సముద్రం కల్పించాలని రిటైర్మెంట్ బెనిఫిట్ ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని మరియు ఇంకా అనేక రకాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ స్వీట్ నాయకులు జయమ్మ ఇందిరా పద్మ శ్రీలక్ష్మి శారద కళమ్మ రమణమ్మ తదితరులు పాల్గొన్నారు

# అర్హులందరికీ సంక్షేమ పథకాల వర్తింపే లక్ష్యం..!

### ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు






**మిర్యాలగూడ అక్టోబర్ 02 (మనం న్యూస్)** : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను నియోజకవర్గంలోని అర్హులందరికీ వర్తింప చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు అన్నారు. సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని ఏ ఆర్ సీ ఫంక్షన్ హాల్ లో జీవో 58 కింద 460 మంది లబ్ధి దారులకు ఇళ్ల పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జీవో నెంబర్ 58, 59 స్కీం అమలులో భాగంగా ప్రభుత్వ స్థలంలో నిర్మించుకున్న నివాసాలకు శాశ్వత ఇళ్ల పట్టాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం అన్ని వర్గాలకు మేలు కలిగే విధంగా స్కీమ్స్ అమలు చేస్తోందన్నారు. వివిధ వృత్తులను, ప్రైవేట్, వ్యవసాయ కూలీలు, ఇతర పనులను చేసుకుంటూ ఫ్యామిలీలను పోషిస్తున్న తరుణంలో ప్రభుత్వ స్థలంలో ఇళ్లను కట్టుకున్న వారికి హక్కులు కల్పించడం ద్వారా ప్రభుత్వం వారికి తగిన భరోసా ఇచ్చిందన్నారు.

ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ కుర్ర విష్ణు, ఏఎంసీ డైరెక్టర్ పత్తిపాటి నవాబ్, బీఆర్ఎస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు బాసాని గిరి, పులి జగదీష్, కౌన్సిలర్లు సాధినేని శ్రీనివాస్, బంటు రమేష్, పశ్య శ్రీనివాస్ రెడ్డి, మన్నెం శ్రీనివాస్ రెడ్డి, ఐల వెంకన్న, బొడ్డు నంద కిషోర్ యాదవ్, బల్లెం అయోధ్య, వడ్డేపల్లి శ్రీనివాస్ తదితరులున్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



**వలిగొండ, అక్టోబర్ 2 (మనం న్యూస్)**: మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు బచ్చు శ్రీనివాస్ సోమవారం మహాత్ముని జయంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాల సమర్పించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్యాగ్రహమే ఆయుధంగా అహింసా మార్గంలో పోరాడి కోట్లాది భారతీయులకు స్వేచ్ఛ స్వాతంత్ర్యాన్ని అందించిన మన జాతిపిత మహాత్మా గాంధీ అని కొనియాడారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన నిరుపేద ఆర్యవైశ్యునికి 5,000 వేల రూపాయలు విలువగల నిత్యవసర సరుకులు నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో గజ్జల అమర్, శ్రీధర్, చీకటిమల్ల లక్ష్మీనరసయ్య, రాములు, హరిబాబు, అప్పిశెట్టి నరేందర్, సంతోష్, డొగిపర్తి సంతోష్, సోమ నాగయ్య, బెలిదే లవ కుమార్, నువ్వుల శ్రీను, చెరుకు చంద్రయ్య, కర్నాటి శివదేవ్, మోలుగు రవి, రఘు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి



**మోత్కూర్, అక్టోబర్ 2 (మనం న్యూస్)** : మహాత్మా గాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మున్సిపల్ చైర్ పర్సన్ తీపిరెడ్డి సావిత్రి మేఘారెడ్డి అన్నారు శుక్రవారంగాంధీ జయంతిని పురస్కరించుకొని మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో ఉన్న మహాత్మ గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో కమిషనర్ సి. శ్రీకాంత్, వైస్ చైర్మన్ బోల్లేపల్లి వెంకటయ్య వార్డు కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



**ఆత్మకూర్(ఎం), అక్టోబర్ 2 (మనం న్యూస్)**: గాంధీ జయంతి సందర్భంగా ఆత్మకూరు పట్టణంలోని హై స్కూల్ ఆవరణలో గల గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా గాంధీ జయంతి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కోరే మల్లేష్, మజ్జిగ నరేశ్ సభ్యులు రంగ శ్రీను, తవిటి వెంకన్న, యాస గోవర్ధన్ రెడ్డి, మురారిశెట్టి సందీప్, నాతి రాము, మొలుగురి రాజు, కోరే రమేష్, మరాఠీ శ్రీశైలం, మల్ల క్రాంతి, లోడి నిఖిల్, తొండల అనిల్, కోరే మహేష్, పంజాల రాజు, నాతి వినయ్, లోడి మహేష్, ప్రదీప్, వనం మధు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



**ఆత్మకూర్(ఎం), అక్టోబర్ 2 (మనం న్యూస్)**: ఆత్మకూర్ గ్రామానికి చెందిన రాచ మల్ల వెంకటేశం గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం రాత్రి మరణించారు. సోమవారం పది దినాలు ఉండగా నాయి బ్రాహ్మణ సంఘం తరపున బాధితులకు ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబానికి మనో ధైర్యం చెప్పారు. ఆత్మకూరు మండల నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా కన్వీనర్ వేముల బిక్షం, అధ్యక్షుడు బొల్లెపల్లి శ్రీహరి, ప్రధాన కార్యదర్శి బండి నరేష్, గౌరవాధ్యక్షులు రాచమల్ల సత్తయ్య, కోశాధికారి రాచమల్ల కృష్ణ, బుగ్గ రాములు, అంజయ్య, దుర్గయ్య, జగన్, నారాయణ, తదితరులు పాల్గొన్నారు

## నేతాజీ యువజన మండలి ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**ఆత్మకూర్(ఎం), అక్టోబర్ 2 (మనం న్యూస్)**: గాంధీ జయంతి సందర్భంగా ఆత్మకూరు పట్టణంలోని హై స్కూల్ ఆవరణలో గల గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా గాంధీ జయంతి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నేతాజీ యువజన మండలి ప్రధాన కార్యదర్శి ఎలిమినేటి మురళీకృష్ణ, మాజీ అధ్యక్షులు చెరుకు శ్రీనివాస్, నేతాజీ యువజన మండలి సభ్యులు బూడిది శేఖర్, కొల్లోజు సంతోష్, గడ్డం నరేష్, మల్లం నవీన్, యాస మహేందర్ రెడ్డి, గుండెగాని కిరణ్, గడ్డం హరీష్, బండారి వంశీ, గుండెగానీ వినయ్, మధు, నరేష్, పాశం భరత్ తదితరాలు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు

**బీబీనగర్, సెప్టెంబర్2, (మనం న్యూస్)**: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ పంజాల రామాంజనేయులు గౌడ్ హాజరై మండల కేంద్రంలోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి, ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి కసుబ శ్రీనివాస్, కాంగ్రెస్ జిల్లా నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్, మాజీ జడ్పీటీసీ సంధిగారి బస్వయ్య, మాజీ ఎంపీపీ టంటం లక్ష్మయ్య , సీనియర్ నాయకులు ఎర్రం మనోహర్, టంటం జహంగీర్, పంజాల వెంకటేష్ గౌడ్, బండారి ఆగమయ్య గౌడ్ , బెండ ప్రవీణ్ , పంజాల ప్రవీణ్ , సామల వేణు , టంటం రఘు , కాసుల వెంకటేష్ గౌడ్ , పంజాల సత్తయ్య గౌడ్ , పంజాల శ్రీనివాస్ గౌడ్ , శ్రీకాంత్ ,సేపుల మహేష్ , సోమ శివ , బాలరాజు , భాస్కర్ రెడ్డి, రక్తని కృష్ణ , లాలయ్య తదితరులు పాల్గొన్నారు



## బీఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**వలిగొండ, అక్టోబర్ 2 (మనం న్యూస్)**: మండల పరిధిలోని ముద్దాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు 50 మంది ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సమక్షంలో సోమవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వేములకొండ ఎంపిటిసి సామ రాంరెడ్డి, ముద్దపురం గ్రామ సర్పంచ్ పెద్దిరెడ్డి ఉప్పల్ రెడ్డి, ఉప సర్పంచ్ జక్కా నర్మద వెంకటరెడ్డి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చీరిక వెంకటరెడ్డి తదితరులు సీఎం కేసీఆర్ అమలుపరుస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు మరియు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి చేస్తున్న మంచి పనులకు ఆకర్షితులై హైదరాబాదులోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కండువలు కప్పుకొని బీఆర్ఎస్ పార్టీలో చేరారు.



## వలిగొండలో ఘనంగా గాంధీ జయంతి

**వలిగొండ, అక్టోబర్ 2 (మనం న్యూస్)**: వలిగొండ మండల కేంద్రంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ అహింసా మార్గంలో గాంధీ పోరాడి కోట్లాది భారతీయులకు స్వేచ్ఛ స్వాతంత్ర్యాన్ని అందించారని వారు అన్నారు. గాంధీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. కాగా వలిగొండ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వేరువేరుగా గాంధీ జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్, నాయకులు పాశం సత్తిరెడ్డి, బోళ్ల శ్రీనివాస్, బత్తిని లింగయ్య, కాసుల వెంకన్న, తుమ్మల యుగంధర్ రెడ్డి, వాకిటి అనంతరెడ్డి, పబ్బు శ్రీనివాస్, బత్తిని నాగేష్ గౌడ్, కందాల రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

### –పాల్గొన్న పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ పంజాల రామాంజనేయులు గౌడ్

**బీబీనగర్, సెప్టెంబర్2, (మనం న్యూస్)** : కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందారని పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ పంజాల రామాంజనేయులు గౌడ్ అన్నారు. మండల కేంద్రంతో పాటు వెంకిర్యాల గ్రామంలో నిర్వహించిన కాంగ్రెస్ ఇంటింటి ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి వెంటనే రూ. 500లకు వంట గ్యాస్, మహిళలకు ఉచిత బస్ పాస్, ఇందిరమ్మ పథకం కింద ఇల్లు కట్టుకోడానికి రూ. 5 లక్షలు, నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలు అందచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి కసుబ శ్రీనివాస్, కాంగ్రెస్ జిల్లా నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్, మాజీ జడ్పీటీసీ సంధిగారి బస్వయ్య, చెరుకు అచ్చయ్య గౌడ్, మాజీ ఎంపీపీ టంటం లక్ష్మయ్య , సీనియర్ నాయకులు ఎర్రం మనోహర్, టంటం జహంగీర్, పంజాల వెంకటేష్ గౌడ్, బండారి ఆగమయ్య గౌడ్ , బెండ ప్రవీణ్ ,



పంజాల ప్రవీణ్ , సామల వేణు , టంటం రఘు , కాసుల వెంకటేష్ గౌడ్ , పంజాల సత్తయ్య గౌడ్ , పంజాల శ్రీనివాస్ గౌడ్ , శ్రీకాంత్ ,సేపుల మహేష్ , సోమ శివ , బాలరాజు , భాస్కర్ రెడ్డి, రక్తని కృష్ణ , లాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ అఖండ మెజారిటీ సాధించాలి

### వినాయకునికి ప్రత్యేక పూజలు చేసిన చిప్పలపల్లి మహేంద్ర నాథ్

**మోత్కూర్, అక్టోబర్ 2(మనం న్యూస్) :** రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ మూడవసారి అఖండ మెజారిటీ సాధించాలని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్ర నాథ్ అన్నారు సోమవారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని గాంధీనగర్ కాలనీలో వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ నిర్వాహకుల ఆహ్వానం మేరకు నిర్వాహకులకు 10116/- విరాళం అందజేశారు.అనంతరం మహేంద్ర నాథ్ మాట్లాడుతూ వినాయకుని దీవెనలతో మన ప్రజల విఘ్నాలు తొలగి పోవాలని,అందరికీ శుభాలు కలగాలని అన్నారు. వారితోపాటు బి.ఆర్.ఎస్ జిల్లా యువజన నాయకులు కూరెళ్ల పరమేష్ ,మోత్కూరు మున్సిపాలిటీ బి ఆర్ ఎస్ అధికార ప్రతినిధి మెంట నగేష్ ఈ కార్యక్రమంలో నిర్వాహక



సభ్యులుదాసరి ప్రవీణ్ కుమార్, మేడి నవీన్, కురెళ్ళా నర్సింహా, కురేల్ల నరేష్, మెంట నర్సింహా, కురెల్ల సైదులు,మేడి శీను,మెంట సునీల్, మెంట చందు, కురెళ్ల కిశోర్,సతీష్,మేడి చందు, తదితరులు..పాల్గొనడం జరిగింది

## ఘనంగా మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి 119వ జయంతి

**భువనగిరి, అక్టోబర్ 2 (మనం న్యూస్):** భువనగిరి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ ఐ న్ టి యు సి అధ్యక్షులు దండు నరేష్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాన మంత్రి లాల్ బహదూర్ శాస్రి 119వ జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాల వేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పి సి సి కార్యదర్శి మాజీ మార్కెట్ చైర్మెన్ పోత్నాక్ ప్రమోద్ కుమార్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు దర్గాయి హరి ప్రసాద్, దండు నరేష్ మాట్లాడుతు లాల్ బహదూర్ శాస్రి, మహాత్మా గాంధీ, జవర్ లాల్ నెహ్రుకి అత్యంత ఆత్మీయుడుగా ఉండి 1947లో స్వాతంత్ర వచ్చిన తరువాత కాంగ్రెస్ పార్టీలో చేరి నెహ్రు ప్రభుత్వంలో కేంద్ర రైల్వే శాఖ మంత్రిగా పనిచేసి కార్మికులకు ఎన్నో సేవలు చేసి అలాగే తరువాత కేంద్ర హోమ్ శాఖ మంత్రిగా ఉన్న గొప్ప వ్యక్తి. నెహ్రు సాన్నిత్యంతో ఈ దేశానికి ద్వితీయ ప్రధాన మంత్రి అయి 1965లో ఇండో–పాకిస్తాన్ యుద్ధం కాలంలో ఈ దేశాన్ని నడిపిచాడు. లాల్ బహదూర్ శాస్రి నినాదం జై జవాన్ జై కిసాన్ యుద్ధ సమయంలో బాగా ప్రచుర్యంలోకివచ్చి ప్రస్తుత కాలం



వరకు ప్రజల గుండెల్లో ఇప్పటి వరకు నిలిచిపోయే గొప్ప నాయకుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఈరపాక నర్సింహా, పడిగల రేణుక ప్రదీప్, మండల పార్టీ అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణ రెడ్డి, జిట్టా మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు నుచ్చు నాగయ్య, గణేష్, అశోక్, ఉపేందర్, క్రాంతి పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే సీఎం కేసీఆర్ లక్ష్యం...! :ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు

**మిర్యాలగూడ అక్టోబర్ 02 (మనం న్యూస్)** : ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ ముందుకు సాగుతున్నారని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు అన్నారు. సోమవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో వేములపల్లి మండలం బుగ్గబావిగూడెం విలేజ్ కు చెందిన సీపీఎం, కాంగ్రెస్ పార్టీలకు కార్యకర్తలు, లీడర్లు కేతనపల్లి శ్రీనివాస్ రెడ్డి, నిమ్మల వెంకట్ రెడ్డిల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సమక్షంలో బీ ఆర్ ఎస్ లో చేరారు. కాగా వీరిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడంతో



పాటు ఇక్కడి ప్రజల అవసరాలు, ఆకాంక్షలకు అనుగుణంగా పాలన అందిస్తున్న సీఎం కేసీఆర్ కు హ్యాట్రిక్ విజయం అందించాలని కోరారు. బుగ్గ బావి గూడెం విలేజ్ కు అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు నిమిత్తం రూ. 11. 84 కోట్లు శాంక్షన్ చేసినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ అనిరెడ్డి నాగలక్ష్మి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## యువత గాంధీజీ అడుగుజాడల్లో నడవాలి.. ఎంపీపీ పుట్టల సునీత

**వేములపల్లి అక్టోబర్ 2 ( మనం న్యూస్):** నేటి యువత గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజస్థాపనకు కృషి చేయడంతో పాటు ఆయన అడుగుజాడల్లో నడవాలని ఎంపీపీ పుట్టల సునీత అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గాంధీ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు



వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధని, సర్పంచి చిర్ర మల్లయ్య యాదవ్, ఎంపీటీసీలు పల్లా వీరయ్య, చల్లబట్ల చైతన్య, ఎంపీ ఓ సంగీత, సూపరింటెండెంట్ నరసింహ, ఉప సర్పంచ్ పద్మ, కార్యదర్శి శ్రవణ్, డాక్టర్ చందన, సి హెచ్ ఓ స్వామి, పుట్టల కృపయా, అమరారపు తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

పందుల ఇస్తారమ్మ మృతీదేహానికి పూలమాలలు నివాళులు

## బీజేపీ రాష్ట్ర నాయకులు వేమిరెడ్డి సురేందర్ రెడ్డి.

**మునుగోడు అక్టోబర్ 02(మనం న్యూస్) :** మునుగోడు మండల కేంద్రంలోని 8వ వార్డుకు చెందిన దళిత వృద్ధ మహిళ పందుల ఇస్తారమ్మ సోమవారం గుండెపోటుతో మరణించారు. విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర



నాయకులు వేమిరెడ్డి సురేందర్ రెడ్డి, మృతీదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో. చీకటిమామిడి సర్పంచ్ తాటికొండ సైదులుగౌడ్,బీసీ సంఘం నాయకులు బొల్లం సైదులు యాదవ్,పందుల మల్లేష్,పందుల సంపత్, ఉదయ్, గాదెపాక ప్రభాకర్,పందుల నరసింహ, యల్లయ్య,యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సాయం

**మాడుగులపల్లి అక్టోబర్ 2 ( మనం ప్రతినిధి )** మాడుగులపల్లి మండల కేంద్రానికి చెందిన సయ్యద్ వయసు 69 ఆటో డ్రైవర్ లత కాలంగా అనారోగ్యం తో బాధపడుతూ సోమవారం మరణించారు. విషయం తెలుసుకున్న తెలంగాన బహుజన రాష్ట్ర సమితి జిల్లా ఇంచార్జి



పుల్లెంల సతీష్ ఈశ్వర బంధం కు సమాచారం ఇవ్వగా వెంటనే స్పందించి కుటుంబ సబ్యులకు వచ్చిన బంధుమిత్రులకు ఉచిత భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామస్తులు బి ఎల్ ఆర్ కు మరియు పుల్లెంల సతీష్ కు ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా గ్రామవాసి అయినటువంటి పుల్లెంల సతీష్ , అతి చిన్న వయసులోనే గ్రామ ప్రజలకు ఏదో రూపంగా నిత్యం సేవలందిస్తున్నారు అని అన్నారు ఈ కార్యక్రంలో టజు షఫీ టజు లతీఫ్ కాసిం తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎంపీపీ కర్ణాటి స్వామి యాదవ్

**మునుగోడు అక్టోబర్ 02(మనం న్యూస్) :** మునుగోడు మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం (అవరణ)లో సోమవారం రోజున గాంధీ జయంతి సందర్భంగా గాంధీ దంపతుల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వతంత్రం తెచ్చిన గొప్ప మహనీయుడు ఘనత వారిదేనని అని అన్నారు. ఈ కార్యక్రమంలో. ఎంపీపీ కర్ణాటి స్వామి యాదవ్, ఎంపీటీసీ ఈద నిర్మల శరత్ బాబు, ఉప సర్పంచ్ పందుల పవిత్ర శ్రీను, మండల అధికారులు ఆర్ భాస్కర్, గ్రామపంచాయతీ కార్యదర్శి మురళీమోహన్, కొంపెల్లి వెంకన్న, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సిఐటియు లో చేరిన అంగన్వాడీ ఉద్యోగులు

**మోత్కూర్, అక్టోబర్ 2(మనం న్యూస్) :** మోత్కూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధి లోని టి జే ఏ సి నుండి 135 మంది అంగన్వాడీ ఉద్యోగులు సోమవారం సిఐటియు యూనియన్ లో చేరారు. మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో అంగన్వాడీ యూనియన్ ప్రాజెక్ట్ సమావేశం సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దాసరి పాండు, కల్లూరి మల్లేశం,అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బూరుగు స్వప్న, సిలివెరు రమాకుమారి ల సమక్షంలో జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ ఉద్యోగులకు గ్రాట్యూటి అమలు చేయాలని సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదని విమర్శించారు.అంగన్వాడీ ఉద్యోగులకు కనీస వేతనం అమలు చేయాలని చేస్తున్న న్యాయమైన పోరాటానికి ప్రభుత్వం దిగిరాక తప్పదని ఇప్పటికే ప్రజాసంఘాల,రాజకీయ పక్షాల మద్దతు పెరిగిందని తెలియజేశారు.పోరాటానికి ప్రభావితమై సీఐటీయూ లో చేరుతున్న అంగన్వాడీ ఉద్యోగులకు అభినందనలు తెలియజేశారు. అనంతరంప్రాజెక్ట్ నూతన



కమిటినీ ఎన్నుకున్నారు సందర్భంగామోత్కూర్ ప్రాజెక్ట్ నూతన కమిటి అధ్యక్షురాలిగా యం ఉపేంద్ర,కార్యదర్శిగా సి హెచ్ నర్మద ,ఉపాధ్యక్షురాలిగా భాగ్యలక్ష్మి,సహాయకార్యదర్శి నిరీక్షణ, కోశాధికారిగా జి స్వప్న లను ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ శ్రీనివాస్ రెడ్డి,నాయకులు పుష్ప, యాదలక్ష్మి, వాణి,మహేశ్వరి,ఉమ,వసుమతి ,శ్రీలత,సుశీల తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ టెక్నికల్ సిబ్బంది సమస్యలను పరిష్కరించాలి

### జిల్లా అధ్యక్షుడు బి.గంగాధర్



**నల్లగొండ, అక్టోబర్ 2 (మనం న్యూస్) :** పంచాయతీరాజ్ శాఖలోని ఈ పంచాయతీ టెక్నికల్ విభాగంలో వివిధ హోదాలలో పనిచేస్తున్న సిబ్బంది సమస్యలను తక్షణమే పరిష్కరిం చాలని ఈ పంచాయతీ టెక్నికల్ విభాగం అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బి గంగాధర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటి ఇచ్చినప పిలుపుమేరకు సామవారం. ఈ పంచాయతీ టెక్నికల్ సిబ్బంది కలెక్టరేట్ ఎదుట సమ్మె చేపట్టారు. ఈసందర్భంగా సమ్మెశిభిరాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ జిల్లా స్థాయిలో పనిచేస్తున్న జిల్లా ప్రాజెక్టు మేనేజర్లకు పేస్కేల్ అమలుచేసి ఉద్యోగభద్రత కల్పించాలన్నారు. ఈ– పంచాయతీ ఆపరేటర్లకు జూనియర్ అసిస్టెంట్ పేస్కేల్ అమలుచేయాలన్నారు. మహిళా ఉద్యోగులందరికి వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు కల్పించాలన్నారు. ఆరోగ్యబీమా కల్పించి ఆరోగ్యభద్రత ఇవ్వాలన్నారు. ఉద్యోగులలో ఉవరైనా మరణిస్తే వారి కుటు సంబంలో ఒకరికి కారుణ్య నియామకం కింద ఉద్యోగం కల్పించి వారి కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కల్పిచే విధంగా అన్ని సైకర్యాలు వసతులు వర్తింపచేయాలన్నారు. తమ సమస్యలు పనిష్కరించేంత వరకు సమ్మెను కొనసాగిస్తామన్నారు. ఈకార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా సహాయ కార్యదర్శి మాలోతు సందీప్, తండు లింగస్వామి, డివిజన్ ఇంచార్జి ఉనేందర్, గోవిందరాజు, శివ, లచ్చిరాంనాయక్, మహిళా ఆపరేటర్ కోఆర్డినేటర్ రజియాబేగం, నాగవ రాణి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**తిరుమలగిరి, అక్టోబర్02(మనం న్యూస్):** జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యాలయం వద్ద మహాత్మా గాంధీ విగ్రహానికి సోమవారం మార్కెట్ ఛైర్మన్ కొమ్మినేని స్రవంతి సతీష్‌కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్‌లు మహేందర్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**మున్సిపాలిటిలో**

మున్సిపాలిటి కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలను సోమవారం నిర్వహించారు. గాంధీ విగ్రహానికి మున్సిపల వైస్ ఛైర్మన్ ఎస్. రఘునందన్‌రెడ్డి, కమిషనర్ దండు శ్రీను గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో వార్డు కౌన్సలర్లు బత్తుల శ్రీను, కుదురుపాక శ్రీలత, పత్తేపురం సరిత, గిలకత్తుల ప్రియాలత, కోఆప్షన్ మెంబర్ యాకూబ్‌పాషా, మున్సిపల్ సిబ్బంది మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.



**జాజిరెడ్డిగూడెంలో..........**

గాంధీ జయంతి వేడుకలను మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మి నర్సయ్యయాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ఎంపీవో సందీప్‌కుమార్, సూపరిటెండెంట్ వెంకటేశ్వర్లు, సీనియర్ అసిస్టెంట్ రాజు, ఎపీవో ఉపేందర్, టీఏలు యాదమ్మ, దీపిక, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు దుస్తుల పంపిణి ప్రశంసనీయం

**తిరుమలగిరి, అక్టోబర్02(మనం న్యూస్):** అనునిత్యం తిరుమలగిరి మున్సిపాలిటి పరిశుభ్రత, హరితహారానికి పాలుపడే మున్సిపాలిటి సిబ్బందికి దుస్తులను పంపిణీ చేయడం హర్షనీయమని రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కేతిరెడ్డి రవీందర్‌రెడ్డి అన్నారు. సోమవారం రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మండలశాఖ ఆధ్వర్యంలో గాంధీ జయంతి సందర్భంగా దాత రహమాన్ అలీ దుస్తులు అందించారు. ఈసందర్భంగా రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటి పారిశుద్ధ్య కార్మికులు వీధులు మురికి కాలువలు శుభ్రం చేస్తు ప్రజలు ఏలాంటి రోగాల బారిన పడకుండా పనిచేస్తారని ఒకరంగా సమాజానికిసేవ చేస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో సంఘం అధ్యక్షులు గొట్టిపర్తి సుదర్శన్‌రావు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ సారంగుల నర్సయ్య, లైన్స్‌క్లబ్ అధ్యక్షులు మందడి పద్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎస్సీ, ఎస్టీ జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కందుకూరి లక్ష్మయ్య, మున్సిపాలిటి పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.



## వాల్ పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి శ్రీనివాస్‌గౌడ్



**నాగారం, అక్టోబర్02(మనం న్యూస్):** మండల పరిధిలోని మామిడిపల్లి గ్రామంలో బహుజన ఆత్మగౌరవ ప్రతిక సర్దార్ సర్వాయి పాపన్నగడ్ విగ్రహావిష్కరణ వాల్ పోస్టర్ గౌడ్‌ల ఆత్మీయ సమ్మేళన సభ వాల్ పోస్టర్‌ను సోమవారం హైదరాబాద్‌లోని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి చేతుల మీదుగా ఆవిష్కరించినట్లు తెలంగాణ గౌడ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మల్కాపురి శ్రీకాంత్‌గౌడ్ తెలిపారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ ఈనెల 5వ తేదిన మామిడిపల్లి గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో టూరిజం శాఖ ఛైర్మన్ గెల్లు శ్రీనివాస్‌యాదవ్, తెలంగాణ చిత్తలూరి కృష్ణమూర్తి, నరేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఫోటో ఎగ్జిబిషన్‌ను విజయవంతం చేయాలి



**నాగారం, అక్టోబర్02(మనం న్యూస్):** ఈనెల 6,7,8 తేదిలలో హైదరాబాద్‌లో జరిగే ఫోటో ఎగ్జిబిషన్‌ను విజయవంతం చేయాలని ఫోటో గ్రఫీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వంగూరి యాదగిరి కోరారు. ఈసందర్భంగా నాగారం మండల కేంద్రంలో సోమవారం పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ ఫోటోగ్రఫీ అనేది చెరిగిపోని ఒక మదుర జ్ఞాపకం లాంటిదన్నారు. ఫోటో గ్రఫీలో రోజు రోజుకు కొత్తదనాన్ని నేర్చుకోవాని ఉద్దేశంతో ఫోటో లాంటి ఎగ్జిబిషన్ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారని ఇలాంటి కార్యక్రమాలకు అందరూ పాల్గొని కొత్తదనాన్ని నేర్చుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ పొదిల శ్రీనివాస్, జిల్లా కోశాధికారి బండారు లాలు, నాగారం మండల అధ్యక్షుడు బొబ్బలి మహేష్, కోశాధికారి తరాల కృష్ణ, ఉపాధ్యక్షులు చిలుకూరి రమేష్, కార్యవర్గ సభ్యులు మురళి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## దాతృత్వం చాటుకున్న కుంభం అనిల్ కుమార్ రెడ్డి

### కాంగ్రెస్ కార్యకర్త మృతుడి కుటుంబానికి రూ. 50 వేలు అందజేత.

**బీబీనగర్, సెప్టెంబర్2, (మనం న్యూస్)** : ఆపదలో ఉన్న పార్టీ కార్యకర్తల కుటుంబాలకు ఎల్లవేలలా అండగా ఉంటానని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మండలంలోని నెమురగొముల గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్త గడ్డం రఘుపతి అకాల మృతి చెందడంతో, సోమవారం కుంభం అనిల్ కుమార్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం వారికి రూ.50వేలు ఆర్థిక సహాయం అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధక్షుడు సురకంటి సత్తిరెడ్డి, పార్టీ గ్రామశాఖ అధక్షుడు ఆముదాల శ్రీకాంత్ గౌడ్, నాయకులు సంకురి కృష్ణ, ఆలేటి నర్సింగ్ రావు, రామావత్ సురేష్ నాయక్, ఆముదాల సంజీవ గౌడ్ పొగాకు వెంకటేష్, కుంచారపు సాయి, శ్రీకాంత్ రెడ్డి కోరిమిళ్ళ, రాజు యాదవ్, కొంచల్ల మల్లేష్, సాకల ఐలయ్య, మచ్చేందర్ రెడ్డి, దండెం ప్రభాకర్, ధీరావత్ రాంచంద్ నాయక్, గుగులోత్ రాములు, రామావత్ కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ విగ్రహానికి చల్లమల్ల నివాళి



**మునుగోడు అక్టోబర్ 02(మనం న్యూస్) :** మునుగోడు మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో సోమవారం రోజున గాంధీ జయంతి సందర్భంగా మహాత్మా గాంధీ దంపతుల విగ్రహానికి టి పి సి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చల్లమల్ల కృష్ణారెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ స్వాతంత్రం తెచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందని కొని యాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పోలగొని సత్యం, నన్నూరి విష్ణువర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సురిగి నరసింహ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సీనియర్ నాయకులు పాల్వాయి చెన్నారెడ్డి, ఎంపీటీసీ భీమనపల్లి సైదులు, వైస్ ప్రెసిడెంట్ మేక ప్రదీప్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నక్క వెంకన్న యాదవ్, పట్టణాధ్యక్షుడు యరసాని దినేష్, మచ్చ పోతుల నరసింహ, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆశావర్కర్ల సమ్మెకు కాంగ్రెస్ సంఘీభావం

**దామరచర్ల, అక్టోబర్ 2 (మనం న్యూస్) :** మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు సీఐటీయూ ఆధ్వర్యంలో గత వారం రోజులు నుండి తమ హక్కుల సాధనకోసం నిరసన దీక్ష చేస్తున్న ఆశా వర్కర్లు కు మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన మద్దతు తెలిపి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజుల శ్రీనివాస్ మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం ఆశా వర్కర్ల శ్రమ దోపిడీ చేస్తూ ,వారిచేస్తున్న పనికి తగ్గ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో ్రాఖి సెల్ అధ్యక్షులు బత్తుల శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోపాల్,సద్దాం ,ఎమ్మెల్యే వెంకటేశ్వర్లు, శివ చరణ్,ఖాదర్ పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్ సారధ్యంలోనే నల్గొండ అభివృద్ధి

**(మొదటి పేజీ తరువాయి)**

లక్ష్మణ్ బాపూజీ విగ్రహం ఆవిష్కరించారు.అక్కడ పాల కేంద్రం లోచేనేత జౌళి శాఖ రాష్ట్ర ప్రయోజిత పథకాలను రాష్ట్ర పుర పాలక,పట్టణ అభివృద్ధి,చేనేత, జౌళి శాఖ మంత్రి కె. తారక రామారావు ప్రారంభించారు. మునుగోడు నియోజకవర్గంలోనీ గట్టుప్పల్, తెరట్పల్లి క్లస్టర్లలకు చెందిన 10 మంది లబ్ధిదారులకు ప్రేమ్ మగ్గాలు మంత్రి అందజేశారు. ₹తెలంగాణ చేనేత మగ్గం₹ పథకంలో భాగంగా గుంట మగ్గాల స్థానంలో చేనేత ఆధునీకరణలో భాగంగా 10 మంది ప్రేమ్ మగ్గాలు చేనేత కార్మికులకు అంద చేశారు.చేనేత కళాకారుల మొబైల్ యాప్ ప్రారంభించారు. టి-నేతన్న యాప్ ద్వారా చేనేత కార్మికులు, అనుబంధ కార్మికులకు సహాయ సహకారాలు అందిస్తారన్నారు. ఈ మొబైల్ యాప్ జియో ట్యగింగ్, ఆధార్ అనుసంధానము, ఐ డి, హెల్త్ కార్డు, క్యూఆర్ కోడ్ ద్వారా చేనేత కార్మికుల సమగ్ర సమాచారా తెలుసుకోవచ్చు అన్నారు. సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందడానికి సులభతరం అవుతుందన్నారు. ఈ యాప్ చేనేత కార్మికుల జీవితాల్లో విప్లవాత్మకమైన మార్పు తీసుకువస్తుందన్నారు. గడియారం సెంటర్ లో 90.61 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న నల్లగొండ కళాభారతి, 139.21 కోట్ల రూపాయల వ్యయంతో ఉదయ సముద్రం ట్యాంక్ బండ్ సుందరీకరణ పనులకు ,. 55 కోట్ల రూపాయల వ్యయంతో పట్టణంలోని అన్ని వార్డులు, వీలీన గ్రామాలలో అభివృద్ధి పనులకు, 56.75 కోట్ల రూపాయల వ్యయంతో వాటర్ సప్లై ఇంప్రూవ్ మెంట్ వర్క్స్ పనులకు, 216.19 కోట్ల రూపాయల వ్యయంతో మిగిలిన వార్డులల్లో ఖ్రు పనులకు, 6.25 కోట్ల రూపాయల వ్యయంతో గడియారం సెంటర్లో నిర్మించనున్న 6 సూట్ ల గెస్ట్ హౌస్ కి , 6 కోట్ల రూపాయల వ్యయంతో కలెక్టరేట్ వద్ద నిర్మించనున్న ఖఆ డివిజన్ కార్యాలయానికి , 12 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న వేర్ హౌసింగ్ కమర్షియల్ కాంప్లెక్స్ కు శంకుస్థాపన చేశారు.,. 40 లక్షల వ్యయంతో నిర్మించిన సుభాష్ చంద్ర బోస్ విగ్రహ ఆవిష్కరణ,. 1.66 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన 'షెల్టర్ ఫర్ అర్బన్ హోమ్లెస్' , 1.11 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన రైతు బజార్,. 50 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన డా,, బి ఆర్ అంబేద్కర్ జంక్షన్ వర్చువల్ గా ప్రారంభోత్సవం,.చేశారు

సభ లో మాట్లాడుతూ నల్గొండ ముఖా చిత్రాన్ని మార్చి ప్రజలకు అన్ని హంగులతో పట్టణం ను అత్యంత సుందరీకరణ గా తీర్చి దిద్దమని విద్య,ఉపాధి రంగాలలో అధిక అవకాశాలు కల్పించామని అన్నారు.రెండు సార్లు 37 వేల కోట్ల తో రైతు రుణ మాఫీ చేశామని అన్నారు.24 గంటలు రైతులకు ఉచిత విద్యుత్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు.దేశం లో ఎక్కడ లేని విధంగా దివ్యాం గులకు 4 016 రూ.లు పెన్షన్ అందిస్తున్నట్లు తెలిపారు.13 లక్షల మంది ఆడ బిడ్డలకు మేన మామ గా కళ్యాణ లక్ష్మి, షాధి ముబరక్ పథకం ద్వారా ఆర్థిక సహాయం అందించి వివాహాలు జరిపించామని అన్నారు.రైతు బంధు కింద దేశం లో ఎక్కడ లేని విధంగా 73 వేల కోట్లు పెట్టుబడి 70 లక్షల మంది రైతు ఖాతాల్లో జమ చేశామని అన్నారు.ఫ్లోరో సిస్ మహమ్మారి కారణంగా లక్ష న్నర మంది నీ జీవచ్చ వాలు మారారని, ఫ్లోరోసిస్ రక్కసినీ కె.చంద్ర శేఖర్ రావు మిషన్ భగీరథ ద్వారా శుద్ధ జలం అందించి రూపు మాపారని అన్నారు .సర్కార్ దవాఖాన లు అన్ని సౌకర్యాలతో అభి వృద్ధి చేసినట్లు,ప్రతి నియోజకవర్గం లో 100 పడకల ఆసుపత్రి , దేశం లో ఎక్కడ లేని విధంగా రాష్ట్రం లో జిల్లా కు ఒక మెడికల్ కళాశాల ను ఏర్పాటు చేశామని తెలిపారు.పని చేసే ప్రభుత్వంను, నాయకులను ప్రజలు ఆశీర్వదించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఎం.పి.లు, ఎమ్మెల్యే లు, ఎం.ఎల్.సి.లుఅధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భూమి, ఆకాశం ఉన్నంతవరకు..

(మొదటి పేజీ తరువాయి)

పొడుస్తున్న పొద్దు మీద పాట తోనే తెలంగాణ వచ్చిందన్నారు.తెలంగాణ ఉద్యమం లో అగ్ని కి ఆహుతి అయి ఉద్యమానికి ప్రాణ మిచ్చిన మలిదశ ఉద్యమ కారుడు తొలి అమరుడుశ్రీకాంత చారి తల్లి శంకరమ్మ మాట్లాడుతూ గద్దర్ అన్న ఆశయం కోసం యువత పోరాడాలన్నారు.నా చావు తో ఇంటికో ఉద్యగం వస్తదని కన్ను మూసా డనున్నారు .నాలుగు కోట్ల ప్రజల గుండెల్లో ఉన్న శ్రీకాంత చారి నాయకుల గుండెల్లో లేదని ఆవేదన వ్యక్తంచేశారు.ఓయు జెఏసి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కందుల మధు మాట్లాడుతూ తెలంగాణ రాజకీయ నిరుద్యోగుల రంగుల ప్రపంచం కాదని తెలంగాణ అమరవీరుల నెత్తుటి శ్వాసల వీలునామా అన్నారు. తెలంగాణ ఉద్యమంలో అసువులు బాసిన ఉద్యమకారుల కుటుంబాలకు న్యాయం జరిగే వరకు పోరాడుతానన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను వణికించి చరిత్రను తిరగ రాసిన చరిత్ర ఉద్యమకారులదని వారిని విస్మరించి ఉద్యమం మూలాలను మరిస్తే ఏ ప్రభుత్వమైనా బతికి బట్ట కట్టడం సాధ్యం కాదన్నారు ప్రభుత్వ సంక్షేమ పథకాలలో 50 శాతం రిజర్వేషన్ కల్పించి సైనికులు లాంటి ఉద్యమకారులను కాపాడుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం ఉస్మానియా యూనివర్సిటీలో పోలీసుల లాఠీల దెబ్బలు తిని చంచలగూడ జైల్లో జైలు జీవితం గడిపాను అన్నారు ఉద్యమకారుల ప్రాణ త్యాగాలతో నిర్మితమైన సింహాసనాలపై కూర్చున్న నాయకులు ఆలోచించాలన్నారు గద్దర్ అన్న పోరాట వారసత్వాన్ని విద్యార్థి సైన్యంతో కొనసాగిస్తానన్నారు గద్దర్ అన్న ఆశయాల సాధన ఆయనకు మనం ఇచ్చే నివాళులు అన్నారు ఈ సందర్భంగా కళాకారులు రాంబాబు , ధూమ్ దాం బృందాలు ఆటపాటతో హోరెత్తించాయి కాగా గద్దర్ అన్న యాధిలో ఉద్యమకారుల సమ్మేళనానికి జిల్లా వ్యాప్తంగా తెలంగాణ ఉద్యమ కారులు, తెలంగాణ వాదులు విద్యార్థులు యువకులు భారీగా తరలివచ్చారు.ఈ కార్యక్రమంలో గద్దర్ కుమారుడు సూర్యం , పొలంపల్లి బాబు మామిడి భాస్కర్‌సైదులు ,పెద్ద సంఖ్యలో కళాకారులు, యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చింతలపాలెం కాంగ్రెస్ పార్టీలో కి భారీ వలసలు

**చింతలపాలెం, అక్టోబర్ 2 (మనం న్యూస్ ):**-కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పేర్కొనబడిన గ్రామాల్లో బి ఆర్ ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు ముఖ్య నాయకుల బిఆర్ ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీ లో చేరిక కిష్టాపురం లో షేక్ దాదా బుడె వారి అనుచరులత బి ఆర్ ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిక. నక్కగూడెం మాజీ ఎంపీపీ భూక్యా జామ ప్రస్తుత చింతల పాలెం మండల రైతు సమన్వయ కమిటీ కోఆర్డినేటర్ భూక్యా చోక్లా వారి అనుచరులతో బి ఆర్ ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిక. ఈ కార్యక్రమంలో ఎంపీ మాట్లాడుతూ నక్కగూడెం నుండి చోక్లా గారు కాంగ్రెస్లో పార్టీలో జాయిన్ కావడం ఆ ఊరికి ఎంతో మేలు జరుగుతుంది చింతలపాలెం మండలానికి కూడా కాంగ్రెస్ బలోపేతం అయితదని అన్నారు చింతలపాలెం మండలం నాయాయంలోని అభివృద్ధి చెందినది నేనే లిఫ్ట్ లేచింది నేనే రోడ్లు వేసినది గుర్తుతెచ్చుకోండి ఈ తొమ్మిది సంవత్సరాల నుంచి ఎటువంటి అభివృద్ధి టిఆర్ఎస్ ప్రభుత్వం వల్ల ఎటువంటి అభివృద్ధి జరగలేదు రాబోయే పది రోజుల్లో ఎలక్షన్ తేదీ ప్రకటిస్తారు కావున మీరందరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించగలరని అన్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కార్యకర్తలు అందరూ మండల నాయకులు పాల్గొన్నారు

## రైతుబంధు సమితి సభ్యులను సన్మానించిన కౌన్సిలర్ కూరెళ్ళ కుమారస్వామి

**మోత్కూరు, అక్టోబర్ 2(మనం న్యూస్) :** జిల్లా రైతు బంధు సమితి సభ్యులుగా నూతనంగా నియమించబడ్డ మోత్కూర్ మున్సిపల్ కేంద్రానికి చెందిన దబ్బటి శైలజ, జంగా శ్రీనులను సోమవారం 12వ వార్డు కౌన్సిలర్ కూరెళ్ళ కుమారస్వామి, దబ్బేటి శైలజ, జంగ శ్రీను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు వారితోపాటు రాష్ట్ర నాయకులు ఆయాజ్,మోత్కూర్ మున్సిపాలిటీ కూరెళ్ళ రమేష్ యూత్ ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యక్షుడు చుక్క అశోక్, హెచ్ఎంసి ఛైర్మన్ కార్మిక విభాగం మున్సిపాలిటీ ఉపాధ్యక్షులు కూరెళ్ళ నాగరాజు, హెచ్ఎంసి ఛైర్మన్ దండ కళ్యాణ్, భవన నిర్మాణ మున్సిపాలిటీ అధ్యక్షులు బందల శీను, మోత్కూరు మున్సిపాలిటీ కార్మిక విభాగ ప్రధాన కార్యదర్శి చెడిపల్లి ఆనంద్,12వ వార్డ్ అధ్యక్షులు కూరెళ్ళ సైదులు, నాయకులు కూరేళ్ల సురేష్,ప్రవీణ్, కూరెళ్ళ గణేష్, కూరెళ్ళ చిన్న, కూరెళ్ల ప్రవీణ్,వేముల సునీల్,నరసింహ, తదితరులు పాల్గొన్నారు.